ప్రత్యక్ష రామచంద్ర శతకం

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.



ప్రత్యక్ష రామచంద్ర శతకము

సీ॥ శ్రీకాంతహృత్సర • సీరుహాభాస్కర
భక్తౌఘమందార • భవవిదూర
పురుహూత సంస్తోత్ర • భువనత్రయపవిత్ర
జలజాప్త శశినేత్ర • సచ్చరిత్ర
నగధీరరిపుభంగ • నతజన సత్సంగ
కరుణాంబుధితరంగ • ఖగతురంగ
కౌస్తుభశ్రీవత్స • కరమర్థిగజమోక్ష
వేదవేద్యాధ్యక్ష • విబుధరక్ష

తే॥ గీ॥ శంకచక్రగదాహస్త • సత్ప్రశస్త
కామితార్థసుధీజన • కల్పభూజ
భక్తవత్సలభాసుర • భద్రశైల
ధామ కృపాసాంద్ర ప్రత్యక్ష • రామచంద్ర.

సీ॥ అవధరింపు దశర ♦ థాత్మజ నీమీఁద
సీసశతకము ర ♦ చింతు నేను
ఆంధ్రసంస్కృత నిఘం ♦ ట్వాదికావ్యములైనఁ
జదివి యెఱుంగని ♦ జడుఁడగాన
ఛందస్సులందున ♦ సక్య్తగణయతి
ప్రాసలక్షణశబ్ద ♦ దోషములను
లేశమాత్రమైన ♦ దేశికునివలన
మొదలె నేరనియట్టి ♦ మూఢమతిని

తే॥ గీ॥ బహువిధంబుల మఱువక ♦ భక్తిచేత
సంతసంబున నీనామ ♦ స్మరణజేతు ॥ భ ॥ 2

సీ॥ ఆదినారాయణా ♦ పాథోధిశయన నా
నేరమెంచకుమయ్య ♦ నిర్మలాత్మ
తప్పులొప్పులుగాని ♦ తావకసత్కృపన్
నోటవచ్చినరీతి ♦ నుడువుచుంటి
ప్రజ్ఞనాయదిగాదు ♦ భారంబునీయదె
పొలుపొందశతకంబు ♦ పూర్తిజేయ
వనజాక్షుయిక్షువు ♦ వంకరమైయున్న
మాధుర్యమెటుబోవు ♦ మహితచరిత

తే॥ గీ॥ పంకమందునఁ గమలముల్ ♦ ప్రబలునటుల
లోకమిందున్న సద్భక్తి ♦ లోటుపడునె ॥ భ ॥ 3

ప్రత్యక్ష రామచంద్ర శతకము.

సీ॥ ఇందిరాహ్లాదయేశ ♦ బృందారకులుమునుల్
గంధర్వులును యక్ష ♦ బృందముపుడు
పంక్తికంఠుఁడుబెట్టు ♦ బాధలకును తాళ
జాలక వైకుంఠ ♦ సదనమునకుఁ
జనుదెంచి కావవే ♦ వనజాక్ష యని మ్రొక్క
వినుతిసేయఁగమది ♦ నెనరుగల్గి
యభయమిచ్చి బళిపి ♦ యంతటరోహించి
మానవాకృతిని ధా ♦ మండలమున

తే॥ గీ॥ తరణివంశజుఁడైన యా ♦ దశరథునకు
అగ్రసుతుఁడవై జన్మించి ♦ నట్టిదేవ ॥ భ ॥

సీ॥ చిఱుతనాఁడే మది ♦ వెఱువక గాధేయు
జన్నంబుగాపాడి ♦ సాహసమున
తాటకి మారీచ ♦ దైత్యసుబాహుల
దోర్బలంబునఁబోరి ♦ దునిమివైచి
పతిశాపకతమునఁ ♦ బ్రస్తరమైయున్న
సుదతిశాపమువాన్చి ♦ మిధిలకరిగి
ఖండేందుమౌళి కో ♦ దండంబు ఖండించి
క్ష్మాజనువరియించి ♦ సంతసించి

తే॥ గీ॥ పరశురామునిగర్వంబు ♦ భంగపరచి
వేగ సాకేతపురమున ♦ కేగినట్టి ॥ భ ॥

సీ॥ అనిశంబు సత్యవ్ర ♦ తాచారపరుఁడగు
తండ్రియాజ్ఞను పిన ♦ తల్లివలన
సౌమిత్రి వెనువెంట ♦ సద్భక్తితోరాఁగ
భూజాతతోసహా ♦ పురమువెడలి
చని విపినముఁజొచ్చి ♦ సరయూనదినిదాటి
గుహునిసన్మానించి ♦ కూర్మితోడ
భక్తితోశబరిచ్చు ♦ ఫలములుభక్షించు
చును మెలంగుచునుండ ♦ జనకుమరణ

తే॥ గీ॥ మెఱిఁగి యుత్తరక్రియలను ♦ జరిపియచట
పర్ణశాలను వసియించు ♦ పరమపురుష॥ భ॥ 6

సీ॥ ఒప్పినసొగసుతోఁ ♦ జుప్పనాతి కపట
భావంబుతో వచ్చి ♦ భ్రమసి వేఁడ
ముక్కుచెవులుఁగోసి ♦ మోసగించివనిపి
ఖరదూషణాదిర ♦ క్కసులఁజంపి
మాయలేడినియొక్క ♦ సాయకంబునఁగొట్టి
ధరణిజఁగోల్పోయి ♦ తల్లడిల్లి
గహనమంతవెదకి ♦ కానక సీతను
గొనిపోవు టెఱిగించు ♦ ఘనజటాయు

తే॥ గీ॥ ముక్తినొందించి కిష్కింధ ♦ పురముఁజొచ్చు
రఘుకులాబ్ధిసుధాకర ♦ యఘవిదూర ॥ భ॥ 7

సీ॥ అంభోజదళనేత్ర ♦ యనఘసచ్చారిత్ర
మిత్రాత్మజునితోడ ♦ మైత్రిజేసి
బలవైరితుకునొక్క ♦ బాణంబుచేఁగూల్చి
పవనజుచే సీత ♦ వార్తనెఱిఁగి
వనచరస్తోమంబు ♦ నొనగూర్చుకొని యప్పు
సేతువుబంధించి ♦ శీఘ్రముగను
దశకంఠ ఘటకర్ణ ♦ దైతేయవ్రజముతో
సంగ్రామమొనరించి ♦ సంహరించి

తే॥ గీ॥ పన్నుగా విభీషణునకుఁ బట్టముపుము
గట్టినటువంటి మిజ్జగ ♦ జ్జెట్టివౌర ॥ భ ॥ 8

సీ॥ కౌసల్యనందనా ♦ కపిసేనకొల్వఁగా
జానకీఁదోడ్కొని ♦ జయముగాను
విరిపుష్పకంబెక్కి ♦ వెడలి యయోధ్యకుఁ
జనుదెంచఁగ నంత ♦ సంభ్రమమున
కమలసంభవరుద్ర ♦ సుమునసతతి మెచ్చి
సుమవృష్టిఁగురిపింప ♦ శుభమటంచు
సంయమిభూదేవ ♦ సంఘంబులాశీర్వ
దించి మంత్రాక్షత ♦ లుంచగాను

తే॥ గీ॥ ప్రాకటంబుగఁ బట్టాభి ♦ షేకమంది
ఘనముగా రాజ్యమేలెడి ♦ ఘనుఁడవీవె ॥ భ ॥

సీ॥ శ్రీశంభునతినుతఁ ♦ సీతామనోహర
కారుణ్యరసపూర ♦ కామజనక
పతితపావననామ భక్తౌఘహృద్ధామ
శోభాయమాన లో ♦ కాభిరామ
శ్రీరామనామంబు ♦ చెలఁగా నీ రేడు
లోకంబులనునిండెఁ ♦ ప్రాకటముగ
సృష్టికర్తగు పర ♦ మేష్ఠికైనను వేయి
శిరములుఁగల యాది ♦ శేషుకైన

తే॥ గీ॥ తావకమహిమోన్నతి నెన్నఁ ♦ గావశంబె
రావణాంతక దశరథ ♦ రాజతనయ ॥ భ ॥ 1(

సీ॥ క్రూరవర్తనుఁడైన ♦ ఘోరపాతకుఁడైన
జారుఁడైనను దురా ♦ చారుఁడైన
దివసాంతమునకొక్క ♦ తేప రామా యని
మనమున స్మరియించు ♦ మనుజునకును
రాకారమునునోట ♦ రాగానె దోషంబు
వారించుఁ దత్ప్రభా ♦ వంబువలన
మాకారమును నోట ♦ మఱి యుచ్చరింపఁగ
వాటమైనట్టి క ♦ వాటమగుచు

తే॥ గీ॥ పాపమును జొచ్చవివద్దని ♦ ప్రకటితముగ
వేదములు బల్కుచున్నవి ♦ విదితముగను॥ భ ॥ 1

సీ॥ కమలాప్రియ కళత్ర ♦ కమనీయ శుభగాత్ర
ఘోరదైత్యజిత వై ♦ కుంఠవాస
బ్రహ్మాదిపిపీలికా ♦ పర్యంతమును భూరి
స్థావరాదుల చరా ♦ చరములందు
శోధింప నందిందు ♦ నూదిమొనను మోగ
నెందుజూచినగాని ♦ సందులేక
సర్వంబు వ్యాపించి ♦ సాంద్రంబుగానిండి
భాసిల్లుచున్నట్టి ♦ పరమపురుష

తే॥ గీ॥ సచ్చిదానందరూపక ♦ స్వప్రకాశ
క్షీరసాగరశయన రా ♦ జీవనయన ॥ భ ॥ 12

సీ॥ కైటభాంతక దేవ ♦ కమలాక్ష కేశవా
దినకరచంద్రాష్ట ♦ దిశలునీవె
భూనభంబులు సుర ♦ భూరుహంబులు నీవె
శైలంబులును మహా ♦ ఋషులునీవె
ఆదిశేషుండు న ♦ ప్తార్ణవంబులు నుడు
వ్యూహంబు నిఖిల జీ ♦ వులును నీవె
గహనంబులును మృగ ♦ ఖగనికరంబులు
నిగమముల్ పదునాల్గు ♦ జగములీవె

తే॥ గీ॥ పరగ లోకనిర్మితకర ♦ బ్రహ్మనీవె
ముఖ్యముగఁ బరికింపఁ ద్రి ♦ మూర్తులీవె ॥ భ ॥ 13

సీ॥ కోసలాధీశ ము ♦ కుంద జనార్దన
రవికోటి సంకాశ ♦ రఘుకులేశ
పనస ఖర్జూరాది ♦ ఫలరసంబులకంటెఁ
బాచదారలకంటె ♦ మించినట్టి
రామనామామృత ♦ రసము నాజిహ్వకు
మంచిరుచిగ లభి ♦ యించెగాన
దురితంబు నేటితోఁ ♦ దొలఁగి ధన్యుఁడ నైతిఁ
బూర్వజన్మార్జిత ♦ పుణ్యమునను
తే॥ గీ॥ స్వప్నముననైన మఱవక ♦ సంతతంబు
సంస్మరించెద నాజన్మ ♦ సఫలమునకు ॥ భ ॥ 14

సీ॥ కౌసల్య వరపుత్ర ♦ గర్వదానవజైత్ర
రఘుకులాంబుధిచంద్ర ♦ రామచంద్ర
దశరథుండనురాజు ♦ తనయుఁడనుచు నెంచె
హితుఁ డని సుగ్రీవుఁ డెదదలంచె
కడుబలాఢ్యుండని ♦ కపులు సేవించిరి
పురుషోత్తముఁడనుచు ♦ నెఱుఁగరైరి
క్షితినాథుఁడనుచు భూ ♦ పతులు గొల్చిరిగాని
జలజనాభుండని ♦ తలఁపరైరి
తే॥ గీ॥ గాన నిన్నుఁదెలియు నెవరి ♦ కైనవశమె
బ్రహ్మజనక పరాత్పర ♦ పద్మనాభ ॥ భ ॥ 15

సీ॥ రామ నీపాదాబ్జ ♦ రజమహత్వంబును
గౌతమబ్రహ్మర్షి ♦ కాంతయెఱుఁగు
భూసుతాధవతవ ♦ భుజబలమహిమను
చండికాలోలుని ♦ చాప మెఱుఁగు
పరమాత్మ తమ ధను ♦ ర్బాణమాహాత్మ్యము
వాసవాత్మజుఁడైన ♦ వాలియెఱుఁగు
వనజాక్ష తావక ♦ వనమాలమహిమను
వాయుసుతుండాంజ ♦ నేయుఁడెఱుఁగు

తే॥ గీ॥ రామనామమహిమ నుమా ♦ రమణుఁడెఱు
నిలను నావంటి దౌర్భాగ్యుఁడేమియెఱుఁగు

సీ॥ కందర్పజనక శ్రీ ♦ కాంతామనోహర
దంతీంద్రుఁ డుదకంబు ♦ దాద్రావుచుండి
మకరిచేఁ జిక్కియా ♦ మాధవా నను గాచి
రక్షించుమని వేఁడ ♦ తక్షణం బె
గుడుసు కైదువు చేతఁ ♦ గుంభీర శీర్షము
ద్రుంచియు గరిని ర ♦ క్షించినావు
శరణన్న రక్షించు ♦ బిరుదు గల్గినయట్టి
పురుషోత్తముఁడవీవె ♦ భుజగశయన

తే॥ గీ॥ శాత్రవులఁజంప వివిధవే ♦ షములఁదాల్చి
భక్తులను దయఁజూచెడిఁ ♦ బ్రభుఁడవీవె ॥౪

సీ॥ నీరజగర్భుని ♦ నిగమము ల్గొనిపోయి
సోమకాసురుఁ డబ్ధిఁ ♦ జొచ్చిడాఁగ
మీనమై జలనిధి ♦ లోనఁజొచ్చియు శ్రుతుల్
దెచ్చి విధాతకు ♦ నిచ్చినావు
కలశాబ్ధి మథియింపఁ ♦ గమఠరూపముఁదాల్చి
తిరిగిరిమోసిన ♦ దైవమీవె
పోత్రివై హాటక ♦ నేత్రుని వధయించి
ధాత్రి నిల్పినయట్టి ♦ ధన్యుఁడీవె

తే॥ గీ॥ కనకకశిపునిఁ జీల్చియుఁ ♦ గనకవసన
భక్తప్రహ్లాదుఁగాచిన ♦ ప్రభుఁడవీవె ॥ భ ॥ 18

సీ॥ చక్రహస్త రమేశ ♦ సర్వేశ బలిని మూఁ
డడుగు లవనిదాన ♦ మడిగియతని
పాతాళమునకును ♦ పదఘట్టనంబున
నణఁగద్రొక్కిన వామ ♦ నావతార
ధరణీశుల శిరము ♦ లిరువది యొకసాఱు
వెఱువకద్రుంచిన ♦ పరశుహస్త
రామచంద్రుండవై ♦ రఘుకులంబునఁబుట్టి
లంకేశు నిలఁ గూల్చి ♦ పంకజాక్ష

తే॥ గీ॥ లోకభయములు దీర్చితో ♦ లోకరక్ష
వివిధ ప్రత్యర్ధిగజసింహ ♦ విదళితాంహ ॥భ॥ 19

ప్రత్యక్ష రామచంద్ర శతకము.

సీ॥ జయజయ రఘురామ ♦ జయ జగదభిరామ
జయజయ శుభనామ ♦ భయవిరామ
జయజయ రణశూర ♦ జయ శత్రుసంహార
జయ మేరు సమధీర ♦ జయవిహార
జయజయ దశవేష ♦ జయ భక్త జనపోష
జయ మానివ్యాత్తోష ♦ జయవిశేష
జయ మన్మథాకార ♦ జయమందరోద్ధార
జయ జగదాధార ♦ జయవిచార

తే॥ గీ॥ జయము నీదివ్యనామ వి ♦ జయము జయమ
జయము చేకూర్చి యేలుమా ♦ సార్వభౌమ

సీ॥ దాశరథీ పరం ♦ ధామ పరాత్పర
పాపవిమోచన ♦ భక్తవరద
జననిగర్భమునుండి ♦ జన్మించినది మొదల్
సౌఖ్యంబులేకను ♦ స్వాంతమ దు
మార్గంబులేకెపు ♦ డష్టకర్మంబులు
బాధింపు చుండె నా ♦ పాపమేమొ
తొలిజన్మమందు నే ♦ ద్రోహముల్ జేసితో
దప్పక బాల్పడె ♦ ధరణిలోన

తే॥ గీ॥ అనుభవింపగ జాలనే ♦ డక్కటకట
యెంత వ్యర్థపు జన్మంబు ♦ నెత్తినాడ ॥భ॥

సీ॥ మమజన్మ నక్షత్ర ♦ మహిమ యేమోగాని
జ్ఞానహీనుఁడ నైతి ♦ జగతియందుఁ
బరుల మేలును జూచి ♦ భావమందునఁ జాల
సంతోష పడనట్టి ♦ జడుఁడ నేను
దురితకృత్యంబుల ♦ నెఱిఁగి మొఱుంగక
వర్తించినట్టి ♦ దుర్వర్తనుఁడను
సాధు సజ్జనులతోఁ ♦ జనువుగా నెపుడైన
మెలఁగ నేరనియట్టి ♦ ఖలుఁడఁగాన

తే॥ గీ॥ ఇట్టి దుర్మార్గుఁడని మదిఁ ♦ యెంచకయ్య
తప్పులన్నియు మన్నించి ♦ దయనుజూడు ॥భ॥ 22

సీ॥ తీర్థయాత్రిలకైనఁ ♦ దిరిగి సత్పుణ్యంబు
నార్జించుదామంటె ♦ నరుగ లేను
అనఘ కృష్ణాస్నాన ♦ మాచరించుదమంటె
చలియటంచును మానుఁగఁ ♦ జాలనయ్య
తపమొనరించి నీ ♦ దరి జేరుదామంటె
నిష్ఠచే స్వాంతంబు ♦ నిలుపలేను
భక్తితో నీనామ ♦ భజనసేయుదమంటె
సంతతాచారము ♦ ల్నలుపలేను

తే॥ గీ॥ కష్టములకోర్వ నావల్లఁ ♦ గాదుసుమ్మి
యెటుల కడతేర్చెదవొ గాని ♦ యెఱుఁగనైతి ॥భ॥

సీ॥ బోధగురుని పాద ♦ పూజసేయుదమంటె
చిత్తచాంచల్యము ♦ చిక్కఁగల్గె
భిక్షుమర్త్యులకేను ♦ బెట్టుదామనకొంటె
పాడుపొట్టకె వెతల్ ♦ బడుచునుంటి
ద్రవిణంబు తెగువతో ♦ ధర్మమిచ్చెదమంటె
లేమిచేఁ గాసైన ♦ లేదు చేత
స్థిరమౌ ప్రతిష్ఠలు ♦ జేయించుదామంటె
సాధ్యంబుగాదె యీ ♦ జన్మమునను

తే॥ గీ॥ శక్తిలేదింక నీనామ ♦ స్తవము జేతు
నింతకంటెను నాచేత ♦ నేమిగాను ॥ భ ॥ 24

సీ॥ శ్రీరామ నీసేవఁ ♦ జేయుటనావంతు
నెనరుతో నన్నేల ♦ నీదెవంతు
అహరాధివంచు ని ♦ న్నర్థింపనావంతు
నేర్పుచే మన్నింప ♦ నీదెవంతు
పరులవేఁడక నిన్ను ♦ ప్రార్థింపనావంతు
నిరతంబుఁ గాపాడ ♦ నీదెవంతు
ముదముతో నీకు నే ♦ మ్రొక్కుటనావంతు
నిజముగా దీవింప ♦ నీదెవంతు

తే॥ గీ॥ నమ్మి యాత్మను భజియింప ♦ నాదువంతు
నేఁడుమముఁబ్రోచి రక్షింప ♦ నీదెవంతు ॥ భ ॥ 25

సీ॥ శతవత్సరములని ♦ మితము జెప్పిరిగాని
బ్రదుకునే మనుజుండు ♦ బ్రతికె నేని
సగమంధకారంబుఁ ♦ జను సుషుప్తావస్థ
లను బాలకౌమార ♦ మునను గొంత
జవ్వనంబునఁ గొంత ♦ సంసారవ్యవహార
వృద్ధాప్యమునఁ గొంత ♦ వివిధగతులఁ
గాలమంతయు వృథా ♦ గడుపుకొనుచు మది
నిన్నుఁదలఁచుటకు ♦ నిమిషమైన

తే॥ గీ॥ మఱియు నవకాశమును లేక ♦ మనుజులెల్ల
వ్యర్థులై చెడిపోదురీ ♦ వసుధలోన ॥ భ ॥

సీ॥ పక్షిరాడ్వాహన ♦ భావజజనక నా
మామవినాకర్ణించు ♦ మానవుండు
సారమ్ము లేని సం ♦ సారాబ్ధినీదుచు
మాయప్రపంచము ♦ మహిమచేత
సిరియు సంపదయు సు ♦ స్థిరమని మదిలోన
నెఱ్ఱవీగుట కదు ♦ వెఱ్ఱిగాద
యిమ్మహీస్థలిమీఁద ♦ నెంతటివారైన
జననమొందుట మఱి ♦ చావుకొఱకె

తే॥ గీ॥ అల్పభోగంబులను నమ్మి ♦ యాశపడుట
సార్థకంబును లేదయ్యె ♦ సత్యముగను ॥ భ ॥

సీ॥ కాయంబు జాగ్రత్త ♦ గాను పోషించిన
దేహమున్విడనాడి ♦ దేహి పోవు
కదుభయాత్ములగుచు ♦ గహనభూములయందు
దాగిన యాపదల్ ♦ దప్పవండ్రు
కానున్న కార్యమ్ము ♦ గాకపోవదుసుమ్మి
జాలినొందఁగనేల ♦ సంచితంబు
కసిబూని పరమేష్ఠి ♦ నొసట వ్రాసినవ్రాతఁ
దప్పింప నెవ్వరి ♦ తరముగాదు

తే॥ గీ॥ కాలకర్మంబు తొలఁగకఁ ♦ గదిసినపుడు
అనుభవింపకఁ దీరదీఁ ♦ యవనిలోన ॥భ॥ 28

సీ॥ తనువు నిత్యముగాదు ♦ మనుజుండు ముదిమినో
బాల్యమందునో మంది ♦ ప్రాయమందో
పండుటాకులురాలు ♦ భాతిని దేహంబు
నుండబోదిది పుట్టి ♦ కుండవిధము
జలముపై బుద్బుద ♦ సరణియునఁగ వృష్టి
బిందువాకుననిల్చు ♦ చందమరయ
కలగని మేల్కాన్న ♦ గతిమాయకాయంబు
గాలిలోపల దీప ♦ కరణి నెపుడొ

తే॥ గీ॥ నాశనముజెందు తనువును ♦ నమ్మిమిగుల
మిట్టిపడుదురు నరజన్మ ♦ మిట్టిదనక ॥ భ ॥ 29

సీ॥ తథ్యంబుగాను భూ ♦ తలమందు నెప్పుడే
యూరనో జనుచున్న ♦ దారియందో
దండకాటవియందొ ♦ దావాగ్నియందునో
యెండవానలయందొ ♦ నిదియఁగాక
నీటియందునొ మృగ ♦ నికరంబు వల్లనో
గృహమందునో కొండ ♦ గుహాలయందో
భత్యంబులేకనో ♦ బాధలచేతనో
యెప్పుడో మరణంబు ♦ తప్పబోదు

తే॥ గీ॥ దండమృత్యువు గాచుక ♦ నుండుగాన
తెలియఁజాలక స్థిరమని ♦ తలఁకనేల ॥ భ ॥ 3

సీ॥ కాలఁబుచేకూడి ♦ కాలకింకరులచేఁ
జిక్కియు శ్రమనొంది ♦ సొక్కియుండి
కాయంబు స్మృతిఁదప్పి ♦ కంపమొందుచునిన్ను
ధ్యానింపనేరకఁ ♦ దల్లడిల్లి
విడువఁజాలక నిల్లు ♦ వెడలిపోలేకను
గుటగుటప్రాణముల్ ♦ గొట్టుకొనుచు
దిక్కులు వీక్షించి ♦ దిక్కెవ్వరని మది
భీతిచే జింతించి ♦ యాతురమునఁ

తే॥ గీ॥ దలఁచనేర్తునో మమతచేఁ ♦ దలఁచలేనో
తెలివియుండఁగనే నిన్ను ♦ గొల్తుదేవ ॥భ॥ 4

సీ॥ ఋణబంధము నదీరి । క్షణములో జీవుండు
పైనమైచనుచున్నఁ । బట్టలేక
యేమిసెప్పెదవని । యేడ్తు రింతియెకాని
చావుదప్పింపఁగాఁ । జాలరైరి
శయ్యచుట్టును జేరి । కుయ్యో మొఱ్ఱోయందు
రయ్యెడ నాయుష్య । మియ్యలేరు
బంధుమిత్రులు దుఃఖ । పడుటమాత్రమెకాని
యడ్డగింప నెవరి । కలవిఁగాక

తే॥ గీ॥ తప్పకను దండధరునకు । నొప్పగింత
పెట్టి చూచుచుందురీ । పృథివిలోన ॥భ॥

సీ॥ కఫవాతపైత్యముల్ । గమ్ముకమున్న నే
నిప్పుడే ధ్యానింతు । నిచ్చకొలఁది
నారాయణ, కృష్ణ । నగధర కేశవ
మాధవపద్మాక్ష । మదనజనక
దామోదర ముకుంద । దైత్యారి గోవింద
వనమాలి కంసారి । వాసుదేవ
తార్క్ష్యవాహన జనా । ర్దన జగన్నాయక
శ్రీరమావల్లభ । శ్రీనివాస

తే॥ గీ॥ యనుచుఁ బాడియింతు భక్తితో । ననుదినంబు
పావనంబైన వైకుంఠ । పదవినొసఁగు ॥భ॥

సీ॥ తరలిపోయెడివేళ । తనవారలెందఱో
సాగనంపుటకున్న । గా ధూము
వటుకు నేతెంచియుఁ । దిరిగైనఁ జూడక
మరలిపోయెద రంత । మురులువీడి
పోవునప్పుడుఁ దాను । పోకైనఁ గొనిపోవఁ
డంతులేనియు ధన । వంతుఁడైన
కాయంబు మెండుగాఁ । గండలుఁ బెంచుక
కాటిపాల్ జేయులే । గానితనను

తే॥ గీ॥ సుకృతమువ్కృతముల్ రెండు । సుస్థిరముగ
వెంటవచ్చు మఱియెవరు । జాటరారు ॥భ॥ 34

సీ॥ పుత్రమిత్రకళత్ర । పౌత్రసంతతిసహా
మాతాపితాగ్రజ । భ్రాతలాది
అక్క చెల్లెం డ్రత్త । లల్లుండ్లు మామలు
బావలు మఱఁదులు । బంధుబృంద
మెక్కడివారలు । నిక్కంబునరయఁగా
నెవరికివారలే । యేమిలేదు
ఋణవిశేషముచేతఁ । బృథివిపైజన్మించి
మమకా [illegible]న వట్టి । మూఁగుచేత

తే॥ గీ॥ వారువీరని తలఁచుట । సారమేమి
నీకుమించినయాప్తుండు । నాకుఁగేఁడె ॥భ॥ 35

సీ॥ జంభారినుతరామ ♦ జనకుండవీవె నా
జనని సీతాదేవి ♦ జగతియందు
భరతశత్రుఘ్నులు ♦ బరగ లక్ష్మణస్వామి
పినతండ్రులనియెంతు ♦ వినయమొప్ప
తమదాసజాలంబు ♦ మమబంధువర్గంబు
నీసేవకు లనుఁగు ♦ నేస్తకాండ్రు
నీవాహనంబైన ♦ నిజబంటు శ్రీయాంజ
నేయుండు నాకు స ♦ హాయబలిమి

తే॥ గీ॥ కలిమి బలగమిందఱు సదా ♦ కలిగియుండెఁ
గామధేనువు ముంగిటఁ ♦ గలిగినట్లు ॥భ॥

సీ॥ బెల్లంబుగలచోట ♦ కొల్లగా నీఁగెలు
చీమలు గుంపులై ♦ చేరినట్లు
నీరు తటాకంబు ♦ నిండినఁబిమ్మట
భూరిమండూకముల్ ♦ జేరినట్లు
భాగ్యంబుగల్గిన ♦ బంధువు లనిశంబు
పత్తురు మఱి మఱి ♦ వసుధలోన
కలిమిపోయినవెన్కఁ ♦ గానరాగెవరైన
విరులు వాడినభృంగ ♦ విధముగాను

తే॥ గీ॥ ద్రోసి నిండుపిల్లపై భ్రమల ♦ దీసివేసి
స్వాంతమున నిన్ను నమ్మితే ♦ సార్థంబు ॥భ॥

సీ॥ ఎన్నిజన్మంబులు ♦ నెత్తితినో తొల్లి
యికమీఁద నేజన్మ ♦ మెత్తువనక
కర్మానుబంధముల్ ♦ కడకుఁబోఁద్రోచియు
నిహమందుసౌఖ్యంబు ♦ నిచ్చిపిదప
పరమందుభవదీయ ♦ పంకజాంఘ్రులసేవ
సమకూర్పవేనాకు ♦ సంతతంబు
నిన్ను నమ్మితి రామ ♦ నిజముగా నా యిష్ట
దైవమటంచును ♦ దలఁచుచుంటి

తే॥ గీ॥ దాసదాసుఁడ ననుఁబ్రోవ ♦ దంతివరద
ముక్తిదాయక లక్ష్మీశ ♦ ముంజకేశ! ॥భ॥ 38

సీ॥ తలఁచెదనామదిఁ ♦ దనివితీరంగను
రామనామము నేఁడు ♦ రమ్యముగను
భజియింతుమత్పూర్వ ♦ పాతకంబు లడంగ
రామనామము నేఁడు ♦ రమ్యముగను
స్మరియింతు నాజన్మ ♦ సఫలంబునౌటకు
రామనామము నేఁడు ♦ రమ్యముగను
ప్రస్తుతించెద మోక్ష ♦ పదవిఁ జెందుటకును
రామనామము నేఁడు ♦ రమ్యముగను

తే॥ గీ॥ దీనవరదుఁ డవని యోగ ♦ దీక్ష చేతఁ
పొగడుచుందును నామన ♦ స్ఫూర్తిగాను ॥భ॥ 39

సీ॥ రామనామామృత । రసముతో సరియౌన
మాధుర్యమైనట్టి । మధుకమైన
రామనామామృత । రసముతో సమమౌన
పనస ఖర్జూరాది । ఫలమ్ములైన
రామనామామృత । రసముతో సమమౌన
సారమయినతీపి ! చక్కెరైన
రామనామామృత । రసముతోఁ బ్రతియౌన
పాలు మీఁగడ దధి । భక్ష్యమైన

తే॥ గీ॥ రామనామామృతముసాటి । రావుగాన
రామనామామృతముభక్త । రక్షణంబు ॥భ॥ 40

సీ॥ వటభూరుహముక్రింద । వాల్మీకి జపియించె
రామ తారకమంత్ర । రాజ మరయ
హిమగిరి సుతకు మ । హేశుండు బోధించె
రామ తారకమంత్ర । రాజ మరయ
ఆంజనేయుని మది ! రంజిల్లుచున్నది
రామ తారకమంత్ర । రాజమరయ
హరిజ విభీషణుల్ । నెరనమ్మి కొనియాడె
రామ తారకమంత్ర । రాజమరయ

తే॥ గీ॥ సకలలోకంబులనునిండి । సాంద్రముగను
ప్రజ్వరిల్లు రామమంత్రంబు, పఠనసేతు ॥భ॥ 41

ప్రత్యక్ష రామచంద్ర శతకము.

సీ॥ రామయ్య నీదివ్య ♦ నామమంత్రముచేత
భూతభేతాళితోఁ ♦ బోరవచ్చు
రామయ్య భవదీయ ♦ నామమంత్రముచేత
మొండిగ్రహంబులఁ ♦ జెండవచ్చు
రామయ్య తమభవ్య ♦ నామమంత్రముచేతఁ
దంతు లుచ్చాటనల్ ♦ దఱుమవచ్చు
రామయ్య తారక ♦ నామమంత్రముచేతఁ
గట్టుపోతులనోళ్ళు ♦ గట్టవచ్చు

తే॥ గీ॥ పరభయంబులనెల్లఁ గా ♦ పాడుననుచు
భళిర నీనామమంత్రంబు ♦ బ్రస్తుతింతు ॥భ॥ 4

సీ॥ శ్రీరామనామ కం ♦ ఠీరవంబున బహు
శత్రుసామజములఁ ♦ జంపవచ్చు
శ్రీరామనామ శో ♦ చిష్కేశకీలచేఁ
గలుష ఘోరాటవుల్ ♦ గాల్పవచ్చు
శ్రీరామనామ రా ♦ జీవాప్త శోభచే
భయదాంధ కారంబుఁ ♦ బాపవచ్చు
శ్రీరామనామ లక్ష్మీ ♦ భూతి నావచే
దారిద్ర్యవారాశి ♦ దాటవచ్చు

తే॥ గీ॥ పరగ రామనామ మనెడు ♦ పవనుచేత
గాడపయునెడు మేఘములు పో ♦ గొట్టవచ్చు ॥భ॥ 4

సీ॥ శ్రీమించు జగదభి ♦ రామనామముచేతఁ
జింతార్ణవముదరిఁ ♦ జేరవచ్చు
రఘుకులోత్తముఁడైన ♦ రామనామముచేత
ఘోరదానవులను ♦ గూల్పవచ్చు
రాజితంబైన శ్రీరామనామముచేతఁ
గాలదూతలఁ బార ♦ దోలవచ్చు
కామితార్థములిచ్చు ♦ రామనామముచేత
బొందితో మోక్షంబుఁ ♦ జెందవచ్చు

తే॥ గీ॥ రామనామము కిల్బిష ♦ రహితమురయ
రామనామంబు సాధు ♦ సంరక్షణంబు ॥భ॥ 44

సీ॥ శ్రీరామనామ సంజీవి యౌషధముచే
మృత్యువును జయించి ♦ మెలఁగవచ్చు
శ్రీరామనామ సం ♦ జీవి యౌషధముచే
బహుజన్మ కర్మముల్ ♦ బాపవచ్చు
శ్రీరామనామ సం ♦ జీవి యౌషధముచే
సద్గుణంబులునిల్పఁ ♦ జాలవచ్చు
శ్రీరామనామ సం ♦ జీవి యౌషధముచే
సుజ్ఞాన మనుజ్యోతిఁ ♦ జూడవచ్చు

తే॥ అనఘ నీనామ సంజీవి ♦ యౌషధమున
నతులితాయు రారోగ్యము ♦ లతిశయిల్లు ॥భ॥ 45

సీ॥ తంతువారికి రామ । తారకంబేగాని
మాయమంత్రములెంత । మాత్రమెల్ల
రోగంబులకు రామ । యోగిమందులెకాని
మాయమందులు నెంత । మాత్రమెల్ల
గ్రహభీతికిని రామ । మహిమయంత్రమె కాని
మాయరక్షలు నెంత । మాత్రమెల్ల
గతినేడ శ్రీరామా ! కాంతుఁడంటినిగాని
మాయదేవుల నెంత । మాత్రమెల్ల

తే॥ గీ॥ సంతతము రామకథ లాల । కింతుగాని
మాయనరుల చరితలెంత । మాత్రమెల్ల ॥భ॥

సీ॥ ధరణిలోఁ దమసాటి । దైవంబు లేఁడని
పారెసారెకు సన్న । సంస్మరింతు
శత్రులవధియించి । జయకీర్తి వడసిన
కపికేతనం బెత్తి । ఘనముగాను
భూనభోంతరమెల్ల । భోరుకొల్పఁగ భేరి
ధణధణవాయింతు । ధ్వనులు చెలఁగ
రాజరాజార్చిత । రఘుకుల సంజాత
రామ నీమహిమను । రాత్రిఁబవలు

తే॥ గీ॥ ఘంటఁగట్టి ప్రమోయింతు నీ । కంటెఘనుఁడు
ఎందు లేఁడని పొగడెద । నంఖవిధను ॥ భ ॥

సీ॥ రామచంద్రుఁడొక్క । భూమిలో వేఱొక్క
సత్యప్రతాపుఁడు । స్వామిలేఁడు
సీతాపతి యితఁడే । సిరులనొసంగుచు
భక్తుల రక్షించె । ప్రభువులేఁడు
దశరథాత్మజుఁడప్ప । దాక్షిణ్యమునుగల
యాశ్రితపోషణుం । డిలనిలేఁడు
కౌసల్యానందను । కంటె దయానిధిఁ
గనఁగోనటకు నెందుఁ । గానరాఁడు

తే॥ గీ॥ అనుచు నెఱనమ్మి సతతంబు । వినుతిఁజేతుఁ
దంతిపోషక నీకన్న దైవమెవరు ॥ధ॥ 48

సీ॥ సైకతంబుఁ గూర్చి । జగతిలో నెవరైన
వరుసగా లెక్కింప । వచ్చుగాని
రేప్రకాశించెడు । రిక్కలవీక్షించి
వరుసగా లెక్కింప । వచ్చుగాని
వడిగాను గురిసెడి । వర్షబిందువులను
వరుసగా లెక్కింప । వచ్చుగాని
నలినాక్ష రామ నీ ॥ నామప్రభావంబు
వారక లెక్కింప । వశముఁగాదు

తే॥ గీ॥ వేయికన్నులు గల్గిన । వేల్పుకైనఁ
దరము వర్ణింప వేల్వేఱ । ధాతకైన ॥ధ॥ 49

సీ॥ హాస్తింకు ప్రెడెవ్వని ♦ నార్తుఁడై మొఱఁబెట్టె
ప్రహ్లాదుఁడెవ్వనిఁ ♦ బ్రస్తుతించె
సుగ్రీవుఁడెవ్వని ♦ స్తుతియించిహితుఁడయ్యెఁ
బావనియెవ్వని ♦ భక్తుఁడయ్యె
సదమలాత్ముఁడు విభీ ♦ షణుఁడు భీతిల్లుచు
శరణంబు నెవ్వని ♦ చాటుఁజొచ్చె
పాంచాలిసభలోన ♦ భంగమొందెడివేళ
నెవ్వనిఁబ్రార్థించె ♦ నింపరేశ

తే॥ గీ॥ వీరిచే నుతింపఁబడిన ♦ వేల్పువీవె
యనుచు వేఁడెద గావమే ♦ యనుదినంబు ॥భ॥ 5

సీ॥ దండంబు దండంబు ♦ దశకంఠసంహార
రక్షించు రక్షించు ♦ రామచంద్ర
కేల్మోడ్తుఁ గేల్మోడ్తుఁ ♦ గిల్బిషధ్వాంసకా
రక్షించు రక్షించు ♦ రాఘవేంద్ర
జోహారు జోహారు ♦ సుమనసవందితా
రక్షించు రక్షించు ♦ రఘుకులేంద్ర
సాష్టాంగముగ నమ ♦ స్కారంబుఁజేసెద
సుజనౌఘసంరక్ష ♦ సుగుణసాంద్ర

తే॥ గీ॥ శరణు కుంజరపోషణ ♦ దురితహారణ
స్తుతియొనర్చెద మాంపాహి ♦ సుస్థిరముగ ॥భ॥

సీ॥ దశరథాత్మజనిన్ను ♦ దర్శించుటేచాలు
నఘనాశమై పుణ్య ♦ మబ్బినట్లు
పూలచేఁదమపాద ♦ పూజసేయుటెచాలు
నలచేతవైకుంఠ ♦ మమరినట్లు
వనజాక్షభవదీయ ♦ వలగొనుటేచాలు
భూప్రదక్షిణముకై ♦ పోయినట్లు
భక్తిచేతనునీకుఁ ♦ బ్రణమిల్లుటేచాలుఁ
గైవల్యసంప్రాప్తిఁ గలిగినట్లు

తే॥ గీ॥ ఉల్లమందున నినునమ్మి ♦ యున్నఁజాలుఁ
జక్కఁగాఁగోరికలు కొన ♦ సాగినట్లు ॥భ॥ 52

సీ॥ శ్రీరామనామము ♦ చింతఁజేసితెచాలు
సకలశాస్త్రంబులుఁ జదివినట్లు
శ్రీరామనామము ♦ చెవులసోకినఁజాలు
వేదపురాణముల్ ♦ వినినయట్లు
శ్రీరామనామము ♦ చేతవ్రాయుటెచాలు
శ్రేష్ఠమౌవ్రతములు ♦ జేసినట్లు
శ్రీరామనామప్ర ♦ సిద్ధిజేసినఁజాలు
కాంచనశిఖరమె ♦ త్రించినట్లు

తే॥ గీ॥ అవనిజాధీశ నిన్నుదైవ ♦ మనుటెచాలు
పుణ్యతీర్థముల్ సేవింపఁ ♦ బోయినట్లు ॥భ॥ 53

సీ॥ దినగండములు తొలంగి ♦ దీర్ఘాయువ్వుర్ గల్గుఁ
దిరుమణి శ్రీనొసటను ♦ దిద్దియున్న
దినగండములు తొలంగి ♦ దీర్ఘాయువుర్ గల్గుఁ
దారకమంత్రము ♦ దలచుచున్న
దినగండములు తొలంగి ♦ దీర్ఘాయువున్ గల్గుఁ
శ్రీవక్షాభరణము ♦ గ్రీవనున్న
దినగండములు తొలంగి ♦ దీర్ఘాయువుర్ గల్గుఁ
శ్రీరామరక్షయుం ♦ జేతనున్న

తే॥ గీ॥ అనిశమును గండములుఁగాతు ♦ వనుచునమ్మ
ప్రతిదినంబును నీనామ ♦ భజనసేతు ॥ భ ॥

సీ॥ సాకేతపురివాస ♦ జానకీరామ నీ
హితభావమును రవి ♦ సుతునకెఱుక
తరణివంశోత్తమా ♦ దశరథరామ నీ
సత్యవాక్యము విభీ ♦ షణునకెఱుక
వారిజదళనేత్ర ♦ వైదేహీరామ నీ
పరిపూర్ణకృప భక్త ♦ వరులకెఱుక
సామజసంరక్ష ♦ రామ నీవే మోక్ష
దాయకుఁడనుచు జ ♦ టాయికెఱుక

తే॥ గీ॥ ఆర్తజనులను బ్రోచిన నీ ♦ యాత్మకెఱుక
నమ్మినా నిన్నె మఱువక ♦ నమ్మవలెను ॥ భ ॥

సీ॥ సాక్షాత్తువైకుంఠ ♦ సదనుఁడౌ గావున
కౌశికయాగంబుఁ ♦ గాచినావు
కేవల శ్రీరమా ♦ దేవుఁడౌ గావున
నీరధిపైఁ గిరుల్ ♦ నిల్పినావు
ముఖ్యంబుగా విష్ణు ♦ మూర్తివి గావున
ఘోరదానవులను ♦ గూల్చినావు
పదివేషములుఁ దాల్చు ♦ భగవంతుఁడవు గాన
నిఖిలజగంబుల ♦ నిండినావు

తే॥ గీ॥ రామ మయమమ్యె సంతట ♦ రాజితముగ
దాసజన హృదయాబ్జ ని ♦ వాసమయ్యె ॥ భ ॥

సీ॥ రామచంద్రానన్ను ♦ రక్షింపఁ గలవని
యన్యదేవులఁ గాని ♦ యాడనెపుడుఁ
గలవందురమర సం ♦ ఘములందు గోవిప్ర
మునులందు భక్తస ♦ మూహమందు
నున్నావొ లేవొ లే ♦ కెన్నఁడైననుగాని
గాన్పించ వదియేమి ♦ కారణమున
యేరూపమును దాల్చి ♦ యెచటనుంటివొ గాని
యేవిధంబున నైన ♦ నెఱుఁగజాల

తే॥ గీ॥ నీదు మాయఁ దెలియఁ బటకు ♦ నిశ్చయముగ
వశము గాదంచు రెంతటి ♦ వారికైన ॥ భ ॥

సీ॥ శ్రీమనోహరనీదు ♦ జీమూతకాయంబు
విశ్వరూపమటంచు ♦ వింటిఁగాని
నేత్రోత్సవంబుగా ♦ నేఁజూడవలెనంటె
నిజవేషమునవచ్చి ♦ నిల్పవేమి
దుష్టమానవ్రకను ♦ దృష్టిఁదాకునటంచు
దర్శనంబియ్యక ♦ దాగినావొ
నామదిఁగనుటకు ♦ నాగాంతకతురంగ
పరికింపుచుంటివో ♦ భావమందుఁ

తే॥ గీ॥ దలఁచినప్పుడే నామ్రోల ♦ నిలువరాద
భుజగమృదుతల్ప నీపాద ♦ పూజసేతు ॥ భ ॥ 5

సీ॥ కౌసల్య సుకుమార ♦ కారుణ్యసాగర
భక్తౌఘసంరక్ష ♦ పంకజాక్ష
భక్తిచేతనునిన్ను ♦ భావమందుననమ్మి
యున్నవాఁడనుగదా ♦ యోమహాత్మ
యెంతవేడినఁగాని ♦ సుంతైనదయలేదు
పంతమానామీఁదఁ ♦ బద్మనాభ
దిక్కునీవేయని ♦ మ్రొక్కుచుంటిని పెక్కు
చిక్కులుబెట్టకు ♦ నిక్కముగను

తే॥ గీ॥ కంటికిని రెప్పవలెనన్నుఁ ♦ గాచెదవని
నిన్నుమఱువక సతతంబు ♦ సన్నుతింతు ॥ భ ॥

ప్రత్యక్ష రామచంద్ర శతకము.

సీ॥ గుహుఁడు నీకేపాటి ♦ బహుదాస్యమును జేసె
శ్రీరామ బహుసంత ♦ సించినావు
శబరి నీకేపాటి ♦ చాలఁగా క్షుధఁదీర్చె
శ్రీరామ బహుసంత ♦ సించినావు
ఉడుత నీకేపాటి ♦ యూడిగంబులు సేసె
శ్రీరామ బహుసంత ♦ సించినావు
కపులు నీకేపాటి ♦ కడు సహాయం బైరి
శ్రీరామ బహుసంత ♦ సించినావు

తే॥ గీ॥ చేతనైనంతపట్టు నీ ♦ సేవఁ జేతు
సంశయింపక నను బ్రోవు ♦ సంతసమున ॥ భ ॥

సీ॥ జోహారు జోహారు ♦ జోహారు జేసెదఁ
గరుణ నాయం దుంచు ♦ కనకచేల
తల్లిదండ్రులు నీవె ♦ దైవంబు నీవని
సంతసిల్లుచునుంటి ♦ సదమలాత్మ
కన్నపుత్రునివలెఁ ♦ గాపాడి రక్షించు
ప్రేమాతిశయమున ♦ బిసరుహాక్ష
ఇహలోకమందు నే ♦ నెల్లప్పుడును తమ
పాదసేవకుఁడను ♦ పరమపురుష

తే॥ గీ॥ నేఁడు నను బ్రోచె భారంబు ♦ నీదె సుమ్ము
దీనరక్షక బిరుదాంక ♦ దేవదేవ ॥ భ ॥

సీ॥ శ్రీనాథ నీభార్య ♦ యైన శ్రీలక్ష్మి
సేవింప శాశ్వత ♦ సిరులొసంగు
పుండరీకాక్ష నీ ♦ పుత్రుఁడౌ విధికి జో
హారుచేసినను చి ♦ రాయువొసఁగు
సురనుత నీపాద ♦ సుతయైన గంగలో
మునిఁగిన జన్మ పా ♦ వనమొసంగు
దామోదర తమ సు ♦ దర్శనమును వేఁడ
శత్రులఁ ఛేదించి ♦ జయమొసంగు

తే॥ గీ॥ నిన్ను ధ్యానింపఁ దలఁగేమి ♦ నిగమచరిత
కామితార్థములొసఁగెడి ♦ ఘనుఁడవీవె ॥ భ ॥ 62

సీ॥ జిష్ణు సన్నుత యాది ♦ విష్ణుమూర్తివినీవె
శంఖ చక్రములిరు ♦ వంకలనురి
శరణుజొచ్చినభక్త ♦ వరులఁ గాచెదనంచు
బిరుదువహించిన ♦ దొరవునీవె
దీనజనులకెల్ల ♦ దిక్కు నీవగుచుఁ బ్ర
సిద్ధిఁ జెందితివని ♦ చిత్తమందు
వేమారులమలవర ♦ వినుతింతు నినుదిన
గతిన మించుకయైనఁ ♦ గలుగదాయె
తే॥ గీ॥ నేమిసేయుదు నాకింక నెవరుదిక్కు
నీవెగలవని నమ్మితి ♦ నీరజాక్ష ॥ భ ॥ 63

ప్రత్యక్ష రామచంద్ర శతకము.

సీ॥ పేదవాండ్రకునీవు ♦ పెట్టుటే లేదుగా
బళులసొమ్మును దిన ♦ మఱిగినావు
చవిజూచి భక్తితో ♦ శబరియిచ్చు ఫలంబు
ఎంగిలనక దిగ ♦ మ్రింగినావు
శ్రీలోలుఁడవుచుఁ గు ♦ చేలుండు యాచింప
బోర్కడటుకులనీవు ♦ మెక్కినావు
విమలచిత్తుండైన ♦ విదురునింటికి నేగి
కూడు తనివిఁదీర ♦ గుడిచినావు

తే॥ గీ॥ వ్రేతలాంగన లిండ్లలో ♦ వెన్న దధియు
పాలు మీఁగడఁ దెగఁదిని ♦ బ్రతికినావు ॥భ॥

సీ॥ నీపొట్టనించితే ♦ నీకదే హర్షంబు
పరుల క్షుద్బాధ నీ ♦ వెఱుఁగవయ్యా
పెట్టిపొయ్యరయున్న ♦ వట్టిమాలైవను
బహుప్రేమగానీవు ♦ పలుకరాద
పలుకుట కిష్టంబు ♦ గలుగకున్నను కడు
వ్యాధిపీడితుఁ జేయ ♦ న్యాయమగున
వ్యాధులుఁ గల్పించి ♦ బాధించితివి సరే
మోక్షమొసంగక ♦ మూర్ఖుఁడవుచు

తే॥ గీ॥ మఱియు బ్రతికించితివి నీవు ♦ కరుణలేక
పుడమిపై నగచాట్లనేఁ ♦ బడుచునుంటి ॥

సీ॥ అపుడయోధ్యను బాసి ♦ యటవిభూములయందు
నున్నాఁడది నీకు ♦ నొక్కచింత
అతివను గోల్పోయి ♦ యడలుచు న్వెదకుచు
నున్నాఁడదినీకు ♦ నొక్కచింత
దశకంఠుచే సహో ♦ దరుఁడు మూర్ఛిల్లియు
నున్నాఁడది ♦ నీకు ♦ నొక్కచింత
పతిని దోడ్కొనిరాఁగ జాకలి నిందించి
యున్నాఁడది నీకు ♦ నొక్కచింత

తే॥ గీ॥ ఇన్నిచింత లనుభవించి ♦ యున్న నీకు
మనసు చెదరినఁ బోవుచుట ♦ మఱతువేమొ ॥భ॥ 74

సీ॥ నగధర నిను నెఱ ♦ నమ్మినందుకుగాను
నిప్పులంబోయెను ♦ నిశ్చయముగ
అందనిపండ్లకై ♦ హస్తము ల్సాచుచుఁ
గోయఁబోయినరీతి ♦ తోయజాక్ష
అతిదాహమైతోఁచ ♦ నరుగుచు నెండమా
వులఁ జూచి జలమని ♦ తలఁచినట్లు
మఱియు నఁబైకెగాల్వ ♦ చెరగునవడగండ్లు
మూలఁగొట్టినభంగి ♦ మంజకేశ

తే॥ గీ॥ ఆశలన్నియు నిపుడు ని ♦ రాశలాయె
జన్మమెత్తినఫలమేమి ♦ జగతియందు ॥భ॥ 7

సీ॥ హరియని సజ్జనుల్ ♦ నరుఁడనిదుర్జనుల్
తర్కింపుచుందురు ♦ తథ్యముగను
భగవంతుఁడనుకొంటి భవదీయమహిమ నా
కించుకైనను గను ♦ పించదాయె
దివ్యదృష్టినిఁగల ♦ దేవుఁడవైనచో
భక్తులశ్రమ కండ్లఁ బడునుగాన
ధరణిపై రామావ ♦ తారమెత్తిన యపుడు
నిన్ను నీవెఱుఁగవు ♦ నిశ్చయముగ

తే॥ గీ॥ నన్నురక్షింతువని యెట్లు ♦ నమ్మఁగలను
తెలిసె నీకీర్తి కడు తేట ♦ తెల్లముగను ॥భ॥

సీ॥ అలనాఁడు మకరిచే ♦ నాపదఁజెందిన
గజరాజు నేలుట ♦ కల్లకల్ల
తండ్రిబాధకునోర్చి ♦ ధ్యానించినట్టి యా
ప్రహ్లాదుఁ బ్రోచుట ♦ బద్దుబద్దు
కౌశికుసవనంబుఁ ♦ గాచి ముగించుట
తథ్యంబుగాదది ♦ మిథ్యమిథ్య
శరణ జొచ్చిన విభీ ♦ షణుని మన్నించియు
లంక నేలించుట ♦ బొంకుబొంకు

తే. గీ॥ ద్రౌపదికిఁ జీరలిచ్చుట ♦ దబ్బరబ్బ
మ్రొక్కుభక్తులఁ బ్రోచుట ♦ టక్కుటక్కు ॥భ॥

సీ॥ హా భక్తమందార ♦ హా మేరునగధీర
హా శత్రుసంహార ♦ యఘవిదూర
హా జానకీలోల ♦ హా సత్యసంశీల
హా నతజనపాల ♦ గానలోల
హా జగద్రక్షక ♦ హా శుభదాయక
హా రఘునాయక ♦ మారజనక
హాపుండరీకాక్ష ♦ హాదీనసంరక్ష
హారమామణివక్ష ♦ వారిజాక్ష

తే॥ గీ॥ తెలిసి తెలియక నిందించి ♦ తిని యటంచు
చలము బూనకు నాతండ్రి ♦ శాంతమొందు॥భ॥ 78

సీ॥ స్త్రీహత్య జేసిన ♦ చెనటివి యంటినా
యేమనంటిని యిఁక ♦ నేమనంటి
చెరనున్నసీతను ♦ చేకొంటి వంటినా
యేమనంటిని యిఁక ♦ నేమనంటి
భరతు పాలనకు లోఁ ♦ బడితివి యంటినా
యేమనంటిని యిఁక ♦ నేమనంటి
గర్భిణీసతిఁబాసె ♦ నిర్భాగ్యుఁడంటినా
యేమనంటిని యిఁక ♦ నేమనంటి

తే॥ గీ॥ ఆత్మజులతో ననియొనర్చె ♦ ననఁగలేదె
యేమనంటిని నే నిఁక ♦ నేమనంటి॥భ॥ 79

సీ॥ జానకీ హృదయేశ ♦ సాకేత నగరీశ
దనుజసంహారకం ♦ దగ్రజనక
దంతీంద్రు నెటువలె ♦ దయఁజూచినాఁడవో
ప్రహ్లాదు నెటులఁ గా ♦ పాడినావో
శత్రు సోదరు విభీ ♦ షణుని మన్నించియు
లంక నేలింపఁ జే ♦ శంక లేక
హా కృష్ణ కావవే ♦ యని ద్రుపదాత్మజ
మొఱబెట్ట, గను పుట్ట ♦ ములు నొసంగి

తే॥ గీ॥ వీరలందఱి నేరీతి ♦ వెఱపుఁదీర్చి
కాచి రక్షించినాఁడవో ♦ తోఁచదాయె ॥భ॥ 61

సీ॥ అచ్యుతా నిన్ను నే ♦ నాశ్రయింతునటంచుఁ
గలశాబ్ధి నిలయుమై ♦ నిలచినావు
అనఘాత్మ నిన్ను నే ♦ నాశ్రయింతునటంచుఁ
గుండలీంద్రునిమీఁదఁ ♦ బండినావు
అంబుజనాభ ని ♦ న్నాశ్రయింతు నటంచు
గరుడు నెక్కి తిరుగ ♦ మఱిగినావు
హస్తిరాడ్వరద ని ♦ న్నాశ్రయింతునటంచు
ధరఁ బెక్కురూపముల్ ♦ దాల్చినావు

తే॥ గీ॥ ఇట్టి కపటచిత్తుఁడవని ♦ యెఱుఁగనైతి
నెందుదాఁగెదవిఁక నాశ్ర ♦ యించుటకును ॥భ॥ 62

సీ॥ పగచేతనైనను ♦ బాంధవంబునైన
చెలిమిచేతను ♦ భక్తిచేతనైన
నిర్వాణనాయక నిన్ను ♦ జేరగవచ్చు
దక్షుచేతను నిన్ను ♦ దిట్టియైన
నారద తరియైన నతి ♦ భీతిచేనైన
సౌఖ్యంబునను ♦ సంతతమునైన
జపతపనిష్ఠచే ♦ సద్వ్రతంబులనైన
రాత్రియు ♦ బగలైనరామరామ

తే॥ గీ॥ స్మరణజేసినవారికి ♦ జన్మజన్మ
పాపములుపోయి వై ♦ కుంఠపదవిగల్గు ॥భ॥ 6

సీ॥ కనకాక్షుడను హేమ ♦ కశిపుడు పంక్తికం
ధరు కుంభకర్ణాది ♦ దంతవక్త్రి
శిశుపాలురును పగచేతను ♦ చివరకు
వైకుంఠద్వార ♦ నివాసులైన
ప్రహ్లాదుడును ♦ గజపతియును భక్తిచే
కైవల్యపదవినిగాంచినారు
బంధుత్వమును బాచపాండవుల్ ♦ నిను జేగ
చెలిమిచే ♦ ముక్తిని చేలుసకును

తే॥ గీ॥ వ్రతము జేసి ♦ రుక్మాంగద వసుమతీశ
ముఖ్యులందరి కిటువలె ♦ మోక్షమబ్బె ॥భ॥

సీ॥ పంకజాక్షా నిన్నుఁ ♦ బ్రార్థించినందుకు
మొఱనాలకించరా ♦ ముదముచేత
నీపాదపద్మముల్ ♦ నెఱనమ్మినందుకు
సంకటంబులఁ బాపు ♦ సదమలాత్మ
దోసిలొగ్గియు నీకు । దాసునైనందుకుఁ
జింతలన్నియు నెగ ♦ జిమ్మునయ్య
పలుమాఱు నీకు చేఁ ♦ బ్రణమిల్లినందుకుఁ
గటికరంబునఁ బ్రోవు ♦ కమలనాథ

తే॥ గీ॥ నీవెగతి యనినందుకు ♦ నిశ్చయముగ
నన్ను నొకభక్తునిగఁ జూడు ♦ నలిననేత్ర ॥భ॥ 68

సీ॥ శ్రీరామచంద్ర నీ ♦ సేవఁజేయుమనంటె
దాక్షిణ్య మాత్మలోఁ ♦ దలఁచ నేమి
కలకాలమును నాదు ♦ కర్మమేమోగాని
నిప్పచ్చరముచేతఁ ♦ దిప్పలయ్యె
శ్రీమంతుడవటంచు ♦ చేజాచి యడిగితే
జాలి లేదాయెను ♦ జలజనయన
ధరణిలోపల నాకుఁ దఱుగు లేదనుకొంటి
నామూలధనమని నమ్మియుంటి

తే॥ గీ॥ అద్రిజనకల్పభూరుహా ♦ మనవిఁగనుము
నిరత నిర్దయఁజూచెద ♦ వెంటికయ్య ॥భ॥ 69

సీ॥ మారీచుఁడనుగాను ♦ మాయ కురంగమై
మోసగించుటకును ♦ మురవిదార
రావణుండనుగాను ♦ కావరంబుననీకు
నపకార మొనరింప ♦ నఘవినాశ
మైరావణుఁడఁగాను ♦ మచ్చుజల్లియు నిమ్ము
గొనిపోయి పాతాళ ♦ మునకుఁ జేర్ప
కుంభకర్ణుఁడఁగాను ♦ ఘోరరౌద్రముతోడ
దురము సేయుటకును ♦ తోయజాక్ష

తే॥ గీ॥ పగతుఁడనుగాను నావంకఁ ♦ బారజూడు
నీదు భక్తులలో నొక ♦ బీదకుఁడను ॥భ॥ 7

సీ॥ కోదండరామ నీ ♦ కొలువు గొలుచుచునుంటి
జీతమిచ్చుటకును ♦ చేతగాద
బహునాళ్లనుండి నీ భజన సేయుచునుంటి
కద్దులేదన నింత కఠినమేల
నెరదాతవని నిన్ను ♦ నెఱనమ్మికొనియుంటి
ధర్మవాత్సల్యంబు ♦ దలఁపవేమి
బ్రతికినన్నాళ్ళు న ♦ న్మతిగాను వేళకుఁ
బొట్టుపాదంబైనఁ ♦ బెట్టరాద

తే॥ గీ॥ ఓర్పుతో నింతకాలంబు నోర్చినాఁడ
నేమి సేయుదు నీదయ ♦ యిట్టులుండె ॥భ॥

ప్రత్యక్ష రామచంద్ర శతకము.

సీ॥ శ్రీరామ నను బ్రోవ ♦ వేరా మొరాలించ
రాదా పరాకేల ♦ రార నాదు
నేరమా నన్నేల ♦ భారమా నీకెంత
బరువా యెనోగాని ♦ పంకజాక్ష
యేదయా నీదయ ♦ లేదా యెనాతోను
మాధవా యింక పెక్కు ♦ మాటలేల
కరుణించ నీచేతఁ ♦ గాకున్న మాతల్లి
సీతమ్మతో నైనఁ ♦ జెప్పరాద

తే॥ గీ॥ దశరథాత్మజ తమ సహోదరులకైనఁ
దెల్పి రక్షింపరాద వై ♦ దేహినాథ ॥ భ ॥

సీ॥ ఆపదబాంధవుండ ♦ వనుమాట నిజమైతె
యీపట్ల ననుబ్రోచు ♦ టిదియె సాక్షి
శరణన్న భక్తులఁ ♦ గరుణించు బిరుదుకంటె
యీవేళ ననుగాచు ♦ టిదియె సాక్షి
నిజముగా వైకుంఠ ♦ నిలయుడ వైనచో
నిత్తరి నన్నేలు ♦ టిదియె సాక్షి
దాశరథ క్షత్రియ ♦ వరదుండ వీవైతె
యిప్పుడ దయఁజూచు ♦ టిదియె సాక్షి

తే॥ గీ॥ వేరె యోచనలేల శ్రీ ♦ విభుడవైతె
యిప్పుడు నన్ను రక్షించుట ♦ యిదియె సాక్షి ॥ భ ॥

సీ॥ రాఘవేంద్రా నన్ను ♦ రక్షింపకున్న నీ
తల్లి కౌసల్య పా ♦ దములయాన
గౌరవంబున నన్ను ♦ గరుణించకున్న నీ
తండ్రి దశరథు పా ♦ దములయాన
కంటికి రెప్పగాఁ ♦ గాపాడకున్న చోఁ
దధ్యముగఁ దమ పా ♦ దములయాన
అనవరతంబు న ♦ న్నాదరింపక యున్న
తావకానుఁగు సహో ♦ దరులయాన

తే॥ గీ॥ బ్రోవరాకున్న నంజనీ ♦ పుత్రునాన
చింతదీర్పక యుంటివా ♦ సీతయాన ॥భ॥ 8

సీ॥ ఆన బెట్టితినని ♦ యాగ్రహింపకు రామ
సర్వాపరాధిని ♦ శరణు శరణు
ఆన బెట్టితినని ♦ యాయాసపడవద్దు
సర్వాపరాధిని ♦ శరణు శరణు
ఆన బెట్టితినని ♦ యాత్మశంకింపకు
సర్వాపరాధిని ♦ శరణుశరణు
ఆన బెట్టితినని ♦ యాశ్రద్ధజేయకు
సర్వాపరాధిని ♦ శరణుశరణు

తే॥ గీ॥ ఆనలన్నియుఁదీరె నీ ♦ యానఁదేరెఁ
గాన నీమది శాంతింప ♦ గానలోల ॥భ॥

సీ॥ రామాయణంబు నే ♦ రచియించి ముందుగాఁ
బ్రకటింప వల్మీక ♦ భవుఁడఁ గాను
కపిసేన నొనగూర్చి ♦ కడువడి సింధుబం
ధన జేయ భానునం ♦ దనుఁడఁ గాను
సీత జాడఁ దెలిపి ♦ చింతదీర్చి ముదిని
ధృతిఁ జెప్పిన పవన ♦ సుతుఁడఁ గాను
దశకంఠు మర్మముల్ ♦ విశదంబుగాఁ జెప్పి
జయముఁ గూర్చిన విభీ ♦ షణుఁడఁ గాను
తే॥ గీ॥ మనుజుఁ డసమర్థుఁడను బుద్ధి ♦ మాలినట్టి
జనుఁడని నిరాకరించకు ♦ జలజనయన ॥ధ॥ 84

సీ॥ రామ నీవే నన్ను రక్షింపవలెఁ గాని
పెరవారి కేటు వలెఁ ♦ బ్రేమ గల్గు
శ్రీమంతులను బాగు ♦ సేయఁ దలంచియు
ధరణి దౌర్భాగ్యులఁ ♦ జెఱుప నెంచి
యతిచిత్రముగ సస్య ♦ మడుగడు గొకరీతి
పంటనిక్షేపమై ♦ పండుచుండు
అట్టి భువికి సీత ♦ పట్టియై జన్మించి
మాతగుణములెట్లు ♦ మఱచి బ్రోచు
తే॥ గీ॥ నీవె రక్షించు దొరవని ♦ నిక్కముగను
నమ్మియుంటిని యితరుల ♦ నమ్మఁజాల ॥ధ॥ 85

సీ॥ పద్మాక్షు తమ మృదు ♦ పర్యంకమైనట్టి
ఫణిరాజు మారుత ♦ భక్షణుండు
శంక లేక నటించు ♦ శంకర నవకయుఁ
బంటు విషము లోక ♦ కంటకుండు
బోలుశిరము గల్గి ♦ బుసలు కొట్టుచునుండు
మట్టినరుల బాధఁ ♦ బెట్టినట్టి
తక్షకేంద్రుఁడు భ్రాత ♦ లక్ష్మణుండై పుట్టె
నతుకటి గుణమేల ♦ వినుచునయ్య

తే॥ గీ॥ నన్ను రక్షింపఁగలఁడని ♦ నమ్మనయ్య
నేఁడు నను రామ సీవె కా ♦ పాడవలయు ॥భ॥ 86

సీ॥ తల్లియిచ్చునెఱిఁగి ♦ తగదనకను రాజ
ధర్మంబుదప్పి నీ ♦ తమ్ముఁడపుడు
అగ్రజుండనుమాట ♦ యాత్మఁగో సుంతైన
విశ్వాసమును లేక ♦ విపినమునకు
రఘురామ నినుబంపి ♦ రాజ్యాధికారియై
పాలించినట్టియా ♦ భరతుఁడిపుడు
మంకుబుద్ధులకైక ♦ మతమును మానునా
నిర్దయాత్ముఁడు గాన ♦ నిన్నెమఱచె

తే॥ గీ॥ నన్ను మన్నించఁగలఁడని ♦ నమ్మఁజాల
కరుణలో నను బ్రోవ నీ ♦ కన్న నెవరు ॥భ॥ 87

సీ॥ ముల్లోకనుతరామ ♦ మూర్తివై జన్మింపఁ
దమ పాంచజన్య సు ♦ దర్శనములు
భరతశత్రుఘ్నులై ♦ పరగజనించియు
భరతుఁడట్టులఁజేసె ♦ పాటిదప్పి
శత్రుఘ్నుఁడైనను ♦ సరసజ్ఞుఁడై తె నీ
పడపులందికుముఁలు ♦ బహుమనుండ
మనసునం దభిమాన ♦ మూను లేక మిమ్ముల
నాదరించఁడుమాత్ర ♦ భేదమునను

తే॥ గీ॥ అట్టి కపటాత్ముఁడేల న ♦ న్నాదరించుఁ
గనికరంబున నను బ్రోచు ♦ ఘనుఁడపీవె॥భ॥ 88

సీ॥ ఒకవేళచిత్త మిం ♦ కొకవేళ నిల్వదు
దివిమూలిపవమాన ♦ దేవుఁడౌయ
జనని సేరము తన ♦ జనకుఁ కెఱిగించు
యాారడిఁబుద్ధిన ♦ యంధురాలు
అట్టి చపలులకుఁ ♦ బట్టియై యుదయించి
భానునోడిసిఁమింగె ♦ పండటంచు
తల్లిదండ్రుల నడ ♦ తలు పట్టుబడకెట్లు
కోతిచేష్టలుమాని ♦ కూపనుఁడిగి

తే॥ గీ॥ హితవుతోడను ♦ హనుమంతుఁ డెటులబ్రోచు
నట్టులైనను నీవె చే ♦ పట్టవలెను ॥భ॥ 89

సీ॥ హా! నీవె కదు నిర్ద ♦ యాత్ముఁడవనుకొంటె
భూజాతయు గదుసు ♦ బుద్ధియయ్యె
పుడమిఁబట్టియె బహు ♦ గదుసనుకొంటెను
సౌమిత్రికాఠిన్య ♦ స్వాంతుఁడయ్యె
దాక్షిణ్యరహితుఁడే ♦ లక్ష్మణుఁడనుకొంటె
భరతశత్రుఘ్నులు ♦ పరుషులైరి
భరత శత్రుఘ్నులే ♦ పాపాత్ములనుకొంటె
తుద కాంజనేయుండు ♦ దుడుకుగాన

తే॥ గీ॥ అట్టి కఠినాత్ము లెటుబ్రోతు ♦ రయ్యనన్ను
నీవె రక్షింపవలెనిఁక ♦ నిశ్చయముగ ॥భ॥ 90

సీ॥ దశరధరామ నీ ♦ దర్శనంబును నాకుఁ
జూపెదవని పార ♦ జూచిచూచి
పద్మలోచన భవ ♦ త్పాదాగ్రము లర్చింప
శరణంచు దోసిలి ♦ జాచిచాచి
సాధువని వినువఁ ♦ జాలక నన్బ్రోవఁ
గలవని తమదండఁ ♦ గాచికాచి
వేసారి సద్భక్త ♦ వితతిని బ్రోచుట
దుస్తరంబని మదిఁ ♦ దోచితోచి

తే॥ గీ॥ పరితపింపుచునుంటి నా ♦ ప్రాప్తమనుచు
పామరుండనుగాన నీ ♦ భావమెఱుఁగ ॥భ॥ 91

సీ॥ రామ హా హా నను వేగ ♦ రక్షింతువని భక్త
గణములతో జతఁ ♦ గలచి కలచి
ధరణిలో నాపాలి ♦ దొరవని నెఱనమ్మి
కొలువ్వకుదిరి నిన్నుఁ ♦ గొలచి కొలచి
హా రామ కావవే ♦ యని కేక వేయుచు
భీతిచేఁ బలుమాఱుఁ బిలచి పిలచి
భవభయంబులనెల్లఁ ♦ బారదోలెదు రామ
ధ్యానంబు నాత్మలోఁ ♦ దలఁచి తలఁచి

తే॥ గీ॥ ఏమి తోఁచక నుంటి నేఁ ♦ డేమి సేయుఁ
గలవొ నాతండ్రి రఘురామ ♦ కరుణఁజూడు॥ భ॥ 9

సీ॥ రామ నీసత్కృప ♦ సామాన్యముగ రాదు
తలఁచి నప్పుడె బ్రోచు ♦ దాతగావు
హరిపదధ్యానంబు ♦ మఱువకఁ దండ్రిచేఁ
బ్రహ్లాదుఁ డతి బాధ ♦ పడుచునుండ
పంచపాండవపత్ని ♦ పాలివందురెగాని
యడవి యందిడుములు ♦ బడుచునుండ
హితుఁడు కుచేలుని సుతులిర్వ దేడ్గురు
కుడువ నోగిరములే ♦ కడలుచుండ

తే॥ గీ॥ నూరకను జూచుచుంటివి ♦ కోరినపుడు
సరగునను వచ్చి రక్షింపఁ ♦ జాలనీవు ॥ భ ॥ 9

సీ॥ శ్రీవత్సలాంఛన ♦ క్షీరాంబుధిశయన
నను బ్రోవ గలవని ♦ నమ్మియుంటి
అక్షీణకరుణా క ♦ టాక్షంబు జూపవు
సృష్టిలో నా దురా ♦ దృష్టమేమొ
దీనునిపైగడు ♦ దీక్షచే సాధింపఁ
గక్షమెందుకుఁ గల్గె ♦ కామజనక
పట్టివిడుచునంచు ♦ భావింపబోకుమి
యెట్టులైన వదలి ♦ పెట్టనిన్ను

తే॥ గీ॥ గట్టిగా హృత్కమలమందుఁ ♦ గదలనీక
నిల్పి భజియింతు నిరతము ♦ నెమ్మనమున ॥భ॥ 9

సీ॥ శతయజ్ఞములునైన ♦ సాటి రాజాలవు
రామ నీ నామాక్ష ♦ రములతోడ
జపతపంబులునైన ♦ సాటిరాజాలవు
రామ నీ నామాక్ష ♦ రములతోడ
శాస్త్ర పురాణముల్ ♦ సాటి రాజాలవు
రామ నీ నామాక్ష ♦ రములతోడ
కోటివిద్యలునైన ♦ సాటి రాజాలవు
రామ నీ నామాక్ష ♦ రములతోడ

తే॥ గీ॥ సేవయును సాటిగావని ♦ యెంచిమదిని
రామ నీ నామము దలంతు ♦ రాత్రిబవలు ॥భ॥

సీ॥ రామ నాజిహ్వపై ♦ రాయనిడి రెండు
బీజాక్షరంబులు ♦ ప్రేమతోడ
లిఖియించి వాక్సిద్ధి ♦ ప్రకటితంబుగ నిచ్చి
సంతతానందైక ♦ స్వాంతుఁ జేసి
రామరామాయంచు ♦ నీమంబుగా సారె
సారెకున్ సొంపగు ♦ స్వరము చేత
బల్కించి నీనామ ♦ భజన యేమారక
చేయించుకొను మెడఁ ♦ బాయకుండ

తే॥ గీ॥ భక్తుఁడను నాకు పాపముల్ ♦ బారదోలి
పరివిమలంబైన వైకుంఠ ♦ పదవినొసఁగు॥ భ॥

సీ॥ నీలమేఘశ్యామ ♦ నిజరూపమునఁగలఁ
బ్రత్యక్షమైతివి ♦ బహుళపరాకు
సాధ్వీలలామయౌ ♦ జానకీదేవినీ
వామాంకమునను స ♦ త్ప్రేమనుంచ
భరత శత్రుఘ్నులు ♦ నిరుపార్శ్వముల నిల్చి
వింజామరంబులు ♦ వేయుచుండ
సౌమిత్రి వెనువెంట ♦ ఛత్రముఁ బట్టఁగాఁ
బావని భవదంఘ్రి ♦ సేవఁ జేయ

తే॥ గీ॥ భక్తులందఱుఁ గూడి నీ ♦ భజనసేయఁ
గాను నేఁటికిఁ గనులార ♦ గాంచినాఁడ॥ భ॥

సీ॥ శ్రీరామ నామము ♦ చెవినాలకించియు
రూఢిగా నీనిజ రూపమునను
దలఁప నన్నాళ్ళకు ♦ సెలవుగా నేటికిఁ
గనులబడితి వెంత ♦ కరుణగల్గె
తొల్లి నేఁజేసిన ♦ దుష్కృతంబెల్లను
తొలఁగి ధన్యుఁడనైతి ♦ తోయజాక్ష
భక్తిచేతను నిన్ను ♦ భజియించినందుకు
జన్మసార్థకమొందె ♦ సఫలముగను

తే॥ గీ॥ విదితముగ మత్సదనము ప ♦ విత్రమయ్యె
విలసితముగ మద్వంశాభి ♦ వృద్ధిపొందు ॥భ॥ 98

సీ॥ గరుడవాహన నిన్ను ♦ గాంచుట నేత్రముల్
జేసిన పుణ్యంబు ♦ సిద్ధముగను
పురుషోత్తమా నిన్ను ♦ బూజింప హస్తముల్
జేసిన పుణ్యంబు వాసిగాను
పరమపావన నీకుఁ ♦ బ్రణమిల్లుట శిరస్సు
జేసిన పుణ్యంబు ♦ భాసురముగ
వనజలోచననీకు ♦ వలగొనుటంఘ్రులు
జేసిన పుణ్యంబు శ్రీరమేశ

తే॥ గీ॥ భక్తితో రామనామంబు ♦ బ్రస్తుతింత
జిహ్వజేసిన పుణ్యంబు ♦ శ్రీనివాస ॥భ॥ 9

సీ॥ కామితార్థములిచ్చు ♦ కామధేనువుగల్గ
గోవులన్ వెలబెట్టి ♦ కొనుటయేల
పారిజాతసుమము ♦ ప్రాప్తమైలభియింప
వనపుష్పములయందు ♦ వాంఛలేల
బృందారకాభుక్త ♦ పీయూషముబ్బంగ
మధు రసంబులమీఁద ♦ మనసదేల
హతజీవ సంజీవి ♦ యౌషధముండంగ
వనమూలికల మందు ♦ తినగనేల

తే॥ గీ॥ భక్తులను గాచిరక్షించు ♦ ప్రభుఁడవుండ
నరులం రక్షింతురనిమదిన్ ♦ నమ్మనేల ॥భ॥ 100

సీ॥ వనజాక్ష మత్ప్రాప్తు ♦ వశమునసేటికిఁ
జిక్కితివిఁకనాకు ♦ దక్కినావు
సాష్టాంగముగ నమ ♦ స్కారంబుజేసి నీ
పాదపద్మములపైఁ ♦ బడియనేను
ఏకదీక్షగనమ్మి ♦ హితవుగాఁ బ్రార్థించి
రక్షించుదాఁకను ♦ రచ్చఁబెట్టి
యడుగత్తి పోనివ్వ ♦ వనమనేత్రుడువచ్చి
విడువుమనిన నేను ♦ విడువనయ్య

తే॥ గీ॥ నీకుఁ గోపమువచ్చిన ♦ నేను వెఱువఁ
గనికరంబున నను బ్రోవు ♦ కామజనక ॥భ॥ 101

సీ॥ శ్రీజానకీప్రియ ♦ శిష్టజనవిధేయ
పాహిమాం పాహిమాం ♦ భక్తవరద
రామనామము భక్త ♦ రక్షణంబని నమ్మి
భక్తితోఁ దమ పాద ♦ పద్మములను
పొందుగా హృత్కంజ ♦ మందున నిల్పియు
శుభదినంబునచిత్త శుద్ధిగాను
కలసిత గోట్టుము ♦ కృల కోటయాఖ్యుఁడ
రచియించితి శతక ♦ రాజమరయ

తే॥ గీ॥ భక్తిరసపూరితంబైన ♦ భావములర
వీనులకు విందుగా నుండు ♦ విమలచరిత॥భ॥ 106

సీ॥ ఈశతకము నిత్య ♦ మెవరైన మదిలోన
కడుభక్తిచేతఁ ద్రి ♦ కాలములను
చదివిన విన్నను ♦ చక్కగా వ్రాసిన
నాయురారోగ్యము ♦ లతిశయిల్లు
దురిత భయాపద ♦ ల్దొలగియు విజయము
చేకూరు నింటను ♦ సిరివసించు
బహుగాను వరపుత్ర ♦ పౌత్రాభివృద్ధిగా
సౌఖ్యంబు నొందుచు ♦ శాశ్వతముగ

తే॥ గీ॥ సకల సామ్రాజ్య వైభవ ♦ పొందులగుచు
శ్రీరమేశుని సన్నిధిఁ ♦ జేరగలరు॥భ॥ 107

ప్రత్యక్ష రామచంద్ర శతకము.

సీ॥ ఓంకారభూతల ♦ వ్యోమంబు నెందాక
తరణి శశాంకులు ♦ తారవార
మెందాక దిక్కులని ♦ నెందాక కులగిరు
లెందాక వార్నిధు ♦ లిందిరేశ
యెందాక లోకము ♦ లెందాక సత్యంబు
నందాక నీకృతి ♦ యందముగను
సకల జనామోద ♦ సమ్మతంబై యొప్పి
ప్రకటమై వేయును ♦ భాసురముగ

తే॥ గీ॥ యశముచేఁ బూజితంబయి ♦ దిశలు నిండు
రామనామంబు సర్వ సం ♦ రక్షణంబు
భక్తవత్సలభాసుర ♦ భద్రశైల
ధామ కృపసాంద్ర ప్రత్యక్ష ♦ రామచంద్ర॥ భ।

శ్రీ ప్రత్యక్ష రామచంద్రశతకము

సంపూర్ణము.







పుస్తకములు దొరకు తావులు :-

1. శ్రీ వీరాంజనేయ సేవాసంఘ
అన్నదాన సమాజము,
కొత్తపేట - గుంటూరు.

2. వేపూరి వెంకటేశ్వర్లు,
కొత్తపేట - గుంటూరు.